PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 237 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 22 ఆగస్టు 2026

## చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్




## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా రాజీనామా చేయాలి: న్యాయవాదుల డిమాండ్




# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

**- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**
**- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో మిగతా2లో...



# చిత్ర పరిశ్రమలో విషాదం..

**దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!**

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత మిగతా2లో...

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు


**- అధికారులకు సంజయ్ జాజు ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మిగతా2లో...

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

**హైకోర్టులో ముగిసిన వాదనలు: 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు**




# పెల్లెట్ గన్స్ ఉదంతంపై కేసు నమోదు




**న్యూఢిల్లీ,21(పిసిడబ్ల్యూ న్యూస్):**ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాహుల్ గాంధీ డిమాండ్ మేరకు పెల్లెట్ గన్స్ ఉదంతంపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాధితుని వైద్య నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెలువరించాయి. గత నెల జూలై 20న నీట్ పేపర్ లీక్ ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు పార్లమెంట్ మార్చ్ కు శాంతియుత నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. విద్యార్థులపై పెల్లెట్ గన్ లతో భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 19 ఏళ్ల సాహిల్ కు తీవ్ర గాయాలైయ్యాయి. బాధిత యువకుడితో కలిసి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ స్ట్రీట్ మిగతా2లో...



# క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్ప..

**- కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు: కొండా సురేఖ**

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ మిగతా2లో...

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి: వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన**




# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేయాలి: మంత్రి సీతక్క వెల్లడి**







# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**- జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రీం కోర్టు**




# జిఓ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్థానిక విద్యార్థులకే ఎంబిబిఎస్ సీట్లు కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శుక్రవారం నీట్ ర్యాంకులు సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కవితతో భేటీ అయ్యారు. ప్రభుత్వం 2024లో తీసుకువచ్చిన 150 జిఓ కారణంగా ఇతర రాష్ట్రాలకు మిగతా2లో...

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్డ జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# జిఒ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

చెందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు వస్తున్నాయని.. ఫలితంగా తెలంగాణ ప్రాంత బిడ్డలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. కవిత స్పందిస్తూ, వారం రోజుల్లో ఎంబిబిఎస్ సీట్లు అలకేట్ చేసే అవకాశ ఉండటంతో ప్రభుత్వం తెలంగాణ స్థానిక విద్యార్థులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్య సంవత్సరం నాటికి తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జిఒ 150ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు నాలుగేళ్లు తెలంగాణలో చదివితే స్థానికత వర్తించేలా జిఒ 150 తేవడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతోన్న విద్యార్థులకే ఎక్కువ ఎంబిబిఎస్ సీట్లు దక్కుతున్నాయని తెలిపారు. ఏటా సుమారు 1,500 నుంచి 2 వేల సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులకే దక్కుతున్నాయని, ఆ మేరకు తెలంగాణ విద్యార్థులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడేళ్లు ఏ రాష్ట్రంలో జరిగితే అక్కడ స్థానికత వర్తించేలా పాత జిఒను పునరుద్ధరించాలని సూచించారు. నీట్ కారణంగా ఇప్పటికే 15 శాతం సీట్లు కోల్పోతున్నామని, ఏ రాష్ట్రంలో మెడికల్ సీట్ల భర్తీకి ఆ రాష్ట్రమే ఎంట్రన్స్ నిర్వహిస్తే సీట్లు కోల్పోవాల్సిన ఆస్కారమే ఉండదన్నారు. విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉన్న ఈ అంశం అత్యంత సెన్సిటివ్ అని.. ప్రభుత్వం వారం రోజుల్లో ఒక నిర్ణయం తీసుకోకుంటే తెలంగాణ విద్యార్థులకు మళ్లీ అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈమేరకు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్‌పోలను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు.అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు.

# క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్పా..

(మొదటి పేజీ తరువాయి)

కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను'అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభివర్ణించారు. మీరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు కూలీలతో పనులు చేయించినప్పుడు.. మనం ఎందుకు చేయించ లేకపోతున్నామని ఫీల్డ్ ప్రతినిధుల బృందాన్ని మంత్రి సీతక్క సూటిగా ప్రశ్నించారు.

# చిత్ర పరిశ్రమలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు.

అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పెల్లెట్ గన్స్ ఉదంతంపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదని సాహిల్ ఆరోపించాడు. అయితే ఎఫ్‌ఐఆర్ నమోదు కాలేదని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.కేసు నమోదు చేసేవరకు స్టేషన్ నుంచి కదిలేది లేదని, నెల రోజులైనా, ఆరు నెలలైన ధర్నా చేస్తానని రాహుల్ గాంధీ భీష్మించారు.

మరోవైపు ఆనాటి ఘటనపై సుప్రీంకోర్టు గురువారం ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని (హెచ్‌పిఇసి) ఏర్పాటు చేసింది.

ఈ కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నారు .ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శాలిందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, రిటైర్డ్ మేఘాలయ డీజీపీ ఎల్.ఆర్. బిష్ణోయ్ కూడా సభ్యులుగా ఉంటారని తెలిపింది.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# కక్షతోనే అడ్డుకున్నారు: మంత్రి వాకిటి



**హైదరాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు రాజకీయ కక్షతోనే కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. సిఎం అమెరికా పర్యటనకు అ నుమతి నిరాకరణపై కేంద్ర మంత్రు లు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ప్రజలకు సమాధానం చె ప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. పేద, బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాల పిల్లలకు ప్రపంచస్థా యి విద్యను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమం త్రి అమెరికా పర్యటనకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సి ఎం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడంద్వారా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేరని వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణకు ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను తీసుకురావడం, విద్యా రంగంలో పెట్టుబడులు, అత్యుత్తమ విద్యా సంస్థల భాగస్వామ్యాలను రాష్ట్రానికి తీసుకురావడం వంటి అంశాల పై చర్చించాలన్నది సీఎం లక్ష్యమని పేర్కొన్నారు. అ మెరికా పర్యటనకు సంబంధించిన అన్ని వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి అ ధికారికంగా పంపించినప్పటికీ అనుమతి నిరాకరించడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.

# చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

**2.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం: వైరా సిఐ వెంకట ప్రసాద్**



**తల్లాడ, ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు ఇంటి చోరీ కేసులను తల్లాడ పోలీసులు ఛేదించారని, ఈ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వైరా సిఐ వెంకటప్రసాద్ తెలిపారు. రెండు ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న జంగాల స్వరూప్ కుమార్ అలియాస్ శాంతి స్వరూప్, వినయ్ కుమార్ ను శుక్రవారం ఉదయం తల్లాడ బస్ స్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. ఏప్రిల్ 11న గంగదేవిపాడు గ్రామానికి చెందిన సిలివేరు నరసింహారావు వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లగా, ఆయన భార్య కూలి పనికి వెళ్లారు. మద్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారావు ఇంటి వాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు అని తెలిపారు. ఇంట్లోని ఇనుప బీరువాను కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా, గంగదేవిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు. అదేవిధంగా తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిందితుడి విచారణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు తల్లాడలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బంగారు ఉంగరాలను చోరీ చేసినట్లు వెల్లడించాడని తెలిపారు. అనంతరం ఆ బంగారు ఉంగరాలను గన్నవరం ప్రాంతంలోని ఎస్. ఆర్ బంగారం దుకాణంలో విక్రయించినట్లు విచారణలో తెలిపారన్నారు. **నిందితుడి నేర చరిత్ర** దర్యాప్తులో నిందితుడికి గతంలో కూడా పలు చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై నమోదైన పాత కేసుల వివరాలను సంబంధిత పోలీస్ రికార్డుల ద్వార పరిశీలించినట్లు, నిందితుడి ప్రమేయం ఉన్న ఇతర ఆస్తి నేరాలను కూడా గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను పంచుల సాక్షుల సమక్షంలో చట్టపరమైన విధానంలో స్వాదీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ఎదుట రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

**తల్లాడ పోలీసుల విజ్ఞప్తి** ప్రజలు ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా తగిన భాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో పోరుగువారికి సమాచారం ఇవ్వడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# 15వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**కల్లూరు రూపురేఖలు మార్చడమే లక్ష్యం**

**కాంగ్రెస్ నాయకులు**

**10 ఏళ్లుగా పట్టించుకోని రహదారికి మహర్దశ**

**డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం**






**కల్లూరు, ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని యూత్ కాంగ్రెస్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు యాస శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని 15వ వార్డు సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న రహదారిని గత పదేళ్లుగా ఎవరూ పట్టించుకోక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ.15 కోట్ల నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు మౌలిక వసతులను మెరుగుపరిచి కల్లూరు రూపురేఖలు మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. 15వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం కావడం పట్ల మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకుడు బొల్లం ఉపేందర్తో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయితే 15వ వార్డు ప్రజలకు రహదారి, డ్రైనేజీ సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా రాజీనామా చేయాలి: న్యాయవాదుల డిమాండ్

**వరంగల్ కోర్టు ప్రధాన గేటు ఎదుట ఆందోళన.. దేశ వ్యాప్త నిరసనలో భాగంగా ధర్నా చేసిన న్యాయవాదులు**






**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన న్యాయవాదులు శుక్రవారం వరంగల్ కోర్టు ప్రధాన గేటు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్ యు) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా నిర్వహించిన ఈ ధర్నాలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఏ), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్), కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐఎల్యూ రాష్ట్ర కోశాధికారి వెన్నంశెట్టి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నడవాల్సిన సంస్థ అని, అయితే చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా ఏకపక్ష నిర్ణయాలు, వ్యక్తిగత ధోరణితో సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. న్యాయవాదుల హక్కులు, రక్షణ కోసం పనిచేయాల్సిన బీసీఐ తన అసలు లక్ష్యానికి భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబంధించిన వ్యవహారంలో విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసేలా వ్యవహరించి, అనంతరం క్షమాపణ చెప్పిన వ్యక్తి బార్ కౌన్సిల్ చైర్మన్ పదవిలో కొనసాగడం సరికాదని అన్నారు. గత 14 సంవత్సరాలుగా ఒకే వ్యక్తి ఆధిపత్య ధోరణితో కొనసాగుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మనన్ కుమార్ మిశ్రా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత కూడా బీసీఐ చైర్మన్ పదవిని కొనసాగించడం నైతికంగా సమంజసం కాదని పేర్కొన్నారు. పౌరసత్వ సవరణ చట్టం (సి ఎ ఎ), ఆర్టికల్ 370 రద్దు, రైతుల ఆందోళనలు వంటి అంశాలపై బీసీఐ పరిధిని దాటి ప్రకటనలు చేయడం సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని విమర్శించారు. ఐఎల్పీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్ని రాజకీయ భావజాలాల న్యాయవాదులకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా ఉండాలని, ఏ ఒక్క రాజకీయ పార్టీ లేదా భావజాలానికి అనుకూలంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మనన్ కుమార్ మిశ్రా రాజీనామా చేసే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. 1961 అడ్వకేట్స్ యాక్ట్ ప్రకారం ఏర్పాటైన బార్ కౌన్సిల్ న్యాయవాదుల హక్కులు, సంక్షేమం, వృత్తి గౌరవాన్ని పరిరక్షించే విధంగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని, అదే లక్ష్యంతో ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఈ నిరసనలో ఎఐఎల్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు సారంపల్లి మధుసూదన్ రెడ్డి, జన్ను పద్మ, పెండ్యాల అనిల్, జన్ను ప్రభాకర్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘుపతి, ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బీమనాథం శ్రీనివాస్, కొత్తపల్లి చిరంజీవి, చంద్ర మౌళి, మేడారపు రంజిత్, పాము రమేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు, జర్నలిస్ట్ చీర భరత్ కుమార్‌కు 'మదర్ థెరిస్సా' అవార్డు




**వరంగల్, ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక సేవ, జర్నలిజం రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వరంగల్ జిల్లా కరీమాబాద్ (40వ డివిజన్) నివాసి, ప్రముఖ జర్నలిస్ట్ చీర భరత్ కుమార్‌కు ప్రతిష్టాత్మక 'మదర్ థెరిస్సా' అవార్డు లభించింది. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ తన కలంతో అనేక సమస్యల పరిష్కారానికి భరత్ కుమార్ కృషి చేస్తున్నారు. వార్తా కథనాలతో ప్రజలను చైతన్యవంతులను చేయడమే కాకుండా, ప్రజా సమస్యలను, అధికారుల లోపాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో, 'సకల కళా సాంస్కృతిక మండలి' ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం, మదర్ థెరిస్సా మరియు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ సంబరాలు–2026ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గడ్డం సుధాకర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆగస్టు 22, సమయం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వేదిక రాజశ్రీ గార్డెన్, శాంతినగర్, వరంగల్ జిల్లా ఈ వేడుకల సందర్భంగా చీర భరత్ కుమార్‌కు మదర్ థెరిస్సా అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భరత్ కుమార్‌కు అవార్డు దక్కడం పట్ల స్థానిక ప్రజలు, తోటి జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కెమెరాతో సమాజానికి అద్దం.. దత్రపు దేవాకు మరో అవార్డు!

**● 15 ఏళ్ల ఫోటో జర్నలిజానికి గుర్తింపు.. హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి రెండోసారి సత్కారం ● ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలను వెలుగులోకి తెచ్చిన దత్రపు దేవా ● కెమెరాతో సామాజిక బాధ్యతకు బాటలు.. దేవాకు జర్నలిస్టుల అభినందనలు**






**ఉప్పల్, ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** గత 15 ఏళ్లుగా ఫోటో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఈనాడు జర్నలిస్టు దత్రపు దేవాకు మరో ప్రతిష్మాత్మక గౌరవం దక్కింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ డా. చెల్లి జనార్దన్‌రావు చేతుల మీదుగా దత్రపు దేవా అవార్డును అందుకున్నారు. యూనివర్సిటీ నుంచి ఆయనకు అవార్డు రావడం ఇది రెండోసారి. ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తీసుకువస్తూ దత్రపు దేవా ఫోటో జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న ఆయనకు మరోసారి అవార్డు దక్కడంపై జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# 11వ తెలంగాణ మాస్టర్ స్విమ్మింగ్‌లో అంబర్‌పేట్ క్రీడాకారుల సత్తా

**- ఇంద్రసేన యాదవ్‌కు 5 స్వర్ణాలు.. రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్**



**హైదరాబాద్, ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అంబర్‌పేట్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్‌లో ఆగస్టు 15న నిర్వహించిన 11వ తెలంగాణ మాస్టర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో అంబర్‌పేట్ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. ఇంద్రసేన యాదవ్ ఐదు స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. వి. రమణ నాలుగు పతకాలు, రాజ్‌కుమార్ సురానా నాలుగు స్వర్ణాలు, ఒక రజత పతకం, మధు మూడు స్వర్ణాలు, రెండు రజత పతకాలు, మురళీధర్ రెడ్డి రెండు రజత పతకాలు సాధించి జట్టు విజయానికి తోడ్పడ్డారు. విజేతలను అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి. మల్లేష్ యాదవ్, రమేష్ గౌడ్, ఎం. శంకర్ ముదిరాజ్, అమృత్ రెడ్డి, శ్రీనివాస్ బాబా, రాజశేఖర్ రెడ్డి, శివ, ప్రభాకర్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుల విజయానికి కోచ్‌లు కె. సురేష్, ప్రశాంత్, సుదీర్, కృష్ణ, గిరి కృషి చేసినందుకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

# జాతీయ రైతు పరిరక్షణ సమితి కార్యదర్శిగా అంజిరెడ్డి ఎన్నిక..




**కరీంనగర్, ఆగస్టు 21 (పి.సి.డబ్ల్యూ. న్యూస్):** జాతీయ రైతు పరిరక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా దావు అంజిరెడ్డిని నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు బి.రెడ్డి కరుణాకర్‌రెడ్డి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు, రైతుల హక్కులు, సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అంజిరెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన దావు అంజిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాల కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రైతులకు అండగా నిలుస్తానని అంజిరెడ్డి తెలిపారు. ఆయన నియామకంపై పలువురు రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## 2వ, 12వ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు మరింత వేగం పెంచుతూ 2వ, 12వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.నగరపాలక సంస్థ 2వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం 12వ డివిజన్ విఘ్నేశ్వర కాలనీలో UIDF నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధితో కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మేయర్ పేర్కొన్నారు.నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మున్సిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నగునూరు జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా విద్యార్థులకు మోటివేషన్ తరగతులు , పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

**- విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన అప్పాల ప్రసాద్ జి...**



**నగునూరు ఆగస్టు 21(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ గ్రామీణ మండలం పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ నగునూరు పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక ప్రాంత ప్రముఖ్ ఆదరణీయ అప్పాల ప్రసాద్ జీ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలపై చక్కటి మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్కూల్ బ్యాగులు మరియు రాత పుస్తకాలను (నోట్ బుక్స్) అందజేశారు.కార్యక్రమంలోనగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తపస్ జిల్లా అధ్యక్షులుఅన్నమనేని తిరుపతిరావు సామాజిక సమరసత వేదిక రాష్ట్ర సహ ప్రముఖ్ పి. రామారావు సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేష్ రెడ్డిదావు సంతోష్ , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోతిరాంపూర్‌లో ఘనంగా తీజ్ ఉత్సవాలు..

**- తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు..బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**





**కరీంనగర్ జిల్లా ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ ప్రాంతంలో బంజారా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొని బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తీజ్ ఉత్సవాలు మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు దోహదపడతాయన్నారు. ఉత్సవాల్లో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర,బండ రమణారెడ్డి ,తోట అనిల్ ,గాజా రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్ర పద్మ అనిల్, దేవసాని సరస్వతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవదుల నీటిని ఏజెన్సీ మండలాలకు అందించాలి: బీజేపీ కిసాన్ మోర్చా

**ములుగు,ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి ఏజెన్సీ ప్రాంతంలోని ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల రైతులకు సాగు, తాగునీరు అందించేందుకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.శుక్రవారం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీనర్సయ్యను కలిసి ఏజెన్సీ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను వివరించినట్లు తెలిపారు. దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నప్పటికీ, ప్రాజెక్టు పరిధిలోని ఏజెన్సీ మండలాల రైతులకు సాగునీరు అందకపోవడం బాధాకరమన్నారు. ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలాల్లో సుమారు 75 వేల మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఉన్నారని, సుమారు 1.90 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నప్పటికీ నీటి వసతి లేక కేవలం 80 వేల




ఎకరాల్లోనే సాగు జరుగుతోందన్నారు. మిగిలిన సుమారు 1.10 లక్షల ఎకరాలు బీడుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సాగునీరు, తాగునీటి సమస్య కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు దేవదుల నీటిని అందించే వరకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఉద్యమాలు చేపట్టి, ఆరు ఏజెన్సీ మండలాలకు దేవదుల నీరు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని రామరాజు నేత తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతరం ప్రజల పక్షాన స్పందిస్తుందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా కమిటీలో ముగ్గురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు, ఒక కార్యాలయ కార్యదర్శి, ఒక కోశాధికారి, మీడియా కన్వీనర్, కో-కన్వీనర్, సోషల్ మీడియా కన్వీనర్, కో-కన్వీనర్లను నియమించినట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతంలో భాగంగా ప్రతి మండలంలో సామాజిక వర్గాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతుల సమస్యలు, సాగునీరు, తాగునీరు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై బీజేపీ కిసాన్ మోర్చా నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.

# శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు ..

**వేలాదిగా పోటెత్తిన మహిళలు..**

**కరీంనగర్ జిల్లా ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ చైతన్యపురిలోనీ శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువైవున్న మహిమాన్విత దివ్య క్షేత్రం 'శ్రీ మహాశక్తి దేవాలయం' వరలక్ష్మీ వ్రత వేడుకలతో జనసంద్రంగా మారింది. శ్రావణ శుక్రవారం, శ్రీ వరలక్ష్మీ వ్రత పూజ భక్తిశ్రద్ధలు, సంప్రదాయ వైభవం మధ్య ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. వరలక్ష్మీ వ్రత వేడుకలను పురస్కరించుకుని ఉదయం 7:30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి, ఘనంగా మహా హారతి నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రధాన వేడుకగా వరలక్ష్మీ వ్రతము, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను అత్యంత భక్తిప్రపత్తులతో చేపట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య



హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఈ పవిత్ర వేడుకలను దేవాలయ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణాన్ని ఆకర్షణీయమైన పూల అలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు భక్తుల పాలిట 'కొంగు బంగారం'గా విరాజిల్లుతున్నారు. ఇక్కడ వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొని



అమ్మవారిని దర్శించుకుంటే సకల సంపదలు, అష్టైశ్వర్యాలు, ఇంటా సుఖశాంతులు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నమ్మకంతోనే చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా భక్తుల సందడితో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు కొనసాగింపు

**అమరావతి,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం భారత తీర రక్షక దళం గాలింపు చర్యలను నిరంతరం కొనసాగిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక హెలికాప్టర్‌తో విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మత్స్యకారుల బోటు సమాచారాన్ని మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్, బంగ్లాదేశ్ సరిహద్దు తీర ప్రాంతాల కోస్ట్‌గార్డ్ అధికారులకు అందించినట్లు మంత్రి వెల్లడించారు. బోటు ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు ఆగవని స్పష్టం చేశారు.కోస్ట్‌గార్డ్, నేవీతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని, మత్స్యకారులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు.



# సింగపూర్ (STM) టౌన్‌షిప్ సొసైటీ ఎన్నికల ప్రక్రియ ముగింపు

**కడప ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్): -** కడపలోని 450 నివాస గృహాలతో కూడిన సింగపూర్ టౌన్‌షిప్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీ చట్టం1995 ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.సొసైటీ నమోదు అనంతరం 300 మందికి పైగా కాలనీవాసులు సభ్యులుగా చేరగా, ప్రధాన నిర్వాహకులు నియమించిన ఎన్నికల పరిశీలకులు రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగాయి. ఆగస్టు 20న సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పరిశీలకులు ప్రకటించారు. అధ్యక్షుడిగా మాజీ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. టి.ఎస్. రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రిమ్స్ నోడల్ అధికారి జి. రవి కుమార్, కోశాధికారిగా హోలిస్టిక్ హాస్పిటల్స్ జనరల్ సర్జన్ డా. ఎల్. వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో




పాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని జిల్లా సహకార అధికారికి పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు డా. టి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ, అత్యధిక విద్యావంతులైన సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం రావీ టౌన్‌షిప్ అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా, వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ముఖ్యంగా మెరుగైన శుభ్రత, పారిశుద్ధ్యం, స్థిరమైన నీటి సరఫరా, పటిష్టమైన భద్రతా చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా, తాత్కాలిక కమిటీ వెంటనే నివాసుల నుంచి నిర్వహణ రుసుము వసూలు చేయడం నిలిపివేసి, సంబంధిత రికార్డులు, బాధ్యతల ను నూతనంగా ఎన్నికైన కమిటీకి అప్పగించాలని ఆయన కోరారు. కొత్త కమిటీ పారదర్శకమైన, ప్రజాస్వామ్య పద్ధతిలో టౌన్‌షిప్ పరిపాలనను ముందుకు తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యల్లో డొల్లతనం

**రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడ అమలవుతుందో చెప్పాలి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**విద్యార్థుల ఖాతాల్లోకే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు**

**చీఫా వైఫల్యాలపై కేంద్రం సమాధానం చెప్పాలి**

**విద్యార్థుల జీవితాలతో రాజకీయం వద్దు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**12 ఏళ్ల బీజేపీ పాలనలో 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది? వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్ ఆర్.ఓ.బీ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి కార్పొరేషన్ కాంగ్రెస్ డిమాండ్**

**కరీంనగర్ ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నేడు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్ తో పలువురు నాయకులతో కలిసి కరీంనగర్ లోని తన నివాసంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, నిన్న కరీంనగర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు గారు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా, డొల్లతనంగా ఉన్నాయని విమర్శించారు. పేద, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు మారాలంటే విద్యే ఏకైక మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పదే పదే చెబుతున్నారని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం రూ. 2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు కేటాయించి, అందులో రూ. 2,050 కోట్లు తక్షణమే విడుదల చేసిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పడ్డాయని, అర్హత - అనర్హత, నిధుల దుర్వినియోగంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకే రైతుబంధు తరహాలో విద్యార్థుల ఖాతాల్లోకే నేరుగా నిధులు జమ చేసే కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడం వల్ల విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ, విదేశీ అవకాశాలు దెబ్బతింటున్నాయని గుర్తించిన ప్రభుత్వం, ఫీజు బకాయిలున్నా పరీక్షలు ముగిసిన వెంటనే



సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన గొప్ప చారిత్రక పథకమన్నారు. విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకం ఎక్కడ అమలవుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్డీఏ వైఫల్యాలపై కేంద్రం సమాధానం చెప్పాలని, తెలంగాణలో శాంతియుత వాతావరణం ఉందని, రాజకీయ ఉనికి కోసం విద్యార్థులను వాడుకోవద్దని హితవు పలికారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ...12 ఏళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఇస్తున్న నిధులు, సెంట్రల్ జీఎస్టీ ద్వారా వెళు తున్న నిధులపై కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అమృత్ పథకం కింద నిధుల వరద తెస్తానన్న కేంద్ర మంత్రి ఎన్ని వరదలు తెచ్చారో చెప్పాలని, గత పథకాలకు పేర్లు మార్చి స్మార్ట్ సిటీ నిధులంటూ గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. కరీంనగర్ ఆర్.ఓ.బి నిర్మాణం ఏడాది గడిచినా పూర్తి కాకపోవడం వల్ల రోగులు, అంబులెన్స్ లు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర నిధుల పేరుతో ఆరోపణలు మాని వెంటనే బ్రిడ్జి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పీఎం ఆవాస్ యోజనలో కేంద్ర-రాష్ట్ర వాటాలను స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం డి తాజ్, వెన్నం రజిత రెడ్డి, మాదాసు శ్రీనివాస్, చింతల్ కిషన్, కూడలి శ్రీధర్, అబ్దుల్ రెహమాన్, అమీర్, కుంభాల రాజు కుమార్, సామ్రాట్, బొమ్మ రాతి సాయి పాల్గొన్నారు.

---

## వాసవి కిట్టు పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు



**కరీంనగర్ ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈరోజు వాసవి కిట్టు పార్టీ ఆధ్వర్యంలో వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం అంగరంగ వైభవంగా చేసుకొని మధురానగర్ హనుమాన్ టెంపుల్ లో పూజలు చేసి పసుపు బొట్ల వాయనము ఇచ్చుకున్నారు. వరలక్ష్మి అమ్మవారు సంపద, సౌభాగ్యం, ఆరోగ్యం, ఆనందం మరియు శ్రేయస్సును ప్రసాదించే తల్లి మనము భక్తితో ఆరాధిస్తాము. ముఖ్యంగా శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతము మన భారతీయ సంస్కృతి లో విశిష్టమైన పండుగ. వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమానికి వాసవి కిట్టు పార్టీ ఆధ్వర్యంలో మహిళలు అందరూ పాల్గొన్నారు.

## దివ్యాంగుల చైతన్యానికి 'వికలాంగుల వాయిస్' దిక్సూచి..:ఉమ్మర్ ఖాన్

**హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరణ**

**ఆగస్టు 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేడుకలు**

**'రాజ్యాంగ హక్కులు - భావప్రకటన స్వేచ్ఛ'పై ప్రత్యేక సెమినార్**



**హైదరాబాద్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'వికలాంగుల వాయిస్' మాస పత్రిక 12వ వార్షికోత్సవ ఉత్సవాలను ఈ నెల (ఆగష్టు) 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పత్రిక గౌరవ సలహాదారులు పి. ఉమ్మర్ ఖాన్ వెల్లడించారు. శుక్రవారం హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల ప్రాంగణంలో వార్షికోత్సవ పోస్టర్‌ను పత్రిక ఎడిటర్ యం. అడివయ్య, మేనేజర్ కె. వెంకట్, ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, హెచ్.కె. రిహ్యాబిలిటేషన్ డైరెక్టర్లు అర్ముగం, శశిధర్ రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి. ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో దివ్యాంగులలో సామాజిక, రాజకీయ చైతన్యం తేవడానికి నడుస్తున్న ఏకైక మాస పత్రిక 'వికలాంగుల వాయిస్' అని కొనియాడారు. గత 11 ఏండ్లుగా నిరంతరాయంగా వెలువడుతున్న ఈ పత్రిక దివ్యాంగుల హక్కుల పోరాటాలకు దిక్సూచిగా, మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. చట్టాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సమాచారాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగుల వద్దకు తీసుకెళ్తూ, వారి చేతిలో ఒక ఆయుధంగా ఉపయోగపడుతోందని వివరించారు. వార్షికోత్సవం సందర్భంగా 'రాజ్యాంగ హక్కులు - భావప్రకటన స్వేచ్ఛ - సవాళ్లు' అనే ముఖ్యమైన అంశంపై సదస్సు (సెమినార్) కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగష్టు 26న మధ్యాహ్నం 1.00 గంటకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యే ఈ వార్షికోత్సవ వేడుకలకు దివ్యాంగులు, హక్కుల కార్యకర్తలు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పత్రిక మేనేజర్ కె. వెంకట్ పిలుపునిచ్చారు.

---

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి మంత్రి అడ్లూరి సానుకూల హామీ

- **వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనర్‌గా వికలాంగులనే నియమించాలి..**
- **తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ**

**హైదరాబాద్ ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరా భవన్‌లో వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి కిరణ్ గుత్తికొండ, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై మంత్రికి సమగ్రమైన మెమోరాండం సమర్పించారు. కమిషనర్ నియమాకం: వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనర్‌గా వికలాంగులనే నియమించాలాని ఫించను పెంపు: నూతనంగా వికలాంగుల పింఛన్లు మంజూరు చేయడంతో పాటు, ప్రస్తుతం రూ. 4,016 అందుకోంటున్న పింఛనుదారులకు రూ. 6,000కు పెంచాలి. ఇందిరమ్మ ఇండ్లు: ప్రభుత్వం కేటాయించే ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పెద్దగొల్ల నాగరాజు, రాష్ట్ర మహిళా నాయకురాలు యశోద గోద తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మాతృదేవోభవ అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి రూ. 1.25 లక్షల విరాళం






**ఆశ్రమ సేవా కార్యక్రమాలను కొనియాడిన దాత మర్రి నరసింహారెడ్డి**

**అనాథల భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి: ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి పిలుపు**



**హైదరాబాద్ ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాతృదేవోభవ అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి మర్రి నరసింహారెడ్డి-సంతోష దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 1,25,000 ల ఆర్థిక సహాయాన్ని అందించారు. తమ స్వర్గీయ తల్లిదండ్రులు కీ.శే. మర్రి ముత్యం రెడ్డి, కీ.శే. మర్రి పెంటమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి అల్లుళ్లు, కూతుళ్లు, మనుమళ్లు, మనవరాళ్లు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నరసింహారెడ్డి మాట్లాడుతూ... స్వంత తల్లిదండ్రులనే సరిగ్గా చూసుకోలేని ప్రస్తుత కాలంలో, 150 మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పించి వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సేవలు ఎంతో గర్వించదగ్గవని కొనియాడారు. అనాథలెవరూ లేరనే సంకల్పంతో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు. ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడుతూ... అనాథల కోసం చేపడుతున్న నూతన భవన నిర్మాణానికి దాతలు నగదు రూపంలోనే కాకుండా సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఇసుక వంటి భవన నిర్మాణ సామగ్రినైనా విరాళంగా ఇవ్వవచ్చని తెలిపారు. ఒక గది నిర్మాణానికి రూ. 1,25,000 ఖర్చవుతుందని, అలా గది నిర్మాణానికి సహాయం చేసిన దాతల పేర్లు, వారి చిత్రపటాలను ఆయా గదుల వద్ద శిలాఫలకాలపై ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో గట్టు గిరి ఆశ్రమ బృందం సభ్యులు మరియు మర్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గుర్తించడ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

## వరలక్ష్మీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

- ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు
- పలు ఆలయాల్లో శ్రావణ సందడి



**విజయవాడ,ఆగస్ట్20:** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరలక్ష్మీ దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారికి దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంతరాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు రద్దు చేశారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా దుర్గమ్మ ఆలయంతోపాటు రాష్ట్రంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి అలంకరణలో కుంకుళ్లమ్మ అమ్మవారు.. భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. భక్తులు.. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భీమవరం మావుళ్లమ్మకు నాలుగు లక్షల గాజులతో అలంకరించారు.శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారిని ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఇందుకోసం భక్తులు నాలుగు లక్షల గాజులను సమర్పించారు. నెల్లూరు జిల్లాలో శ్రావణ శుక్రవార పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేషార్చనలు, సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని గాజులు, వజ్రకిరీటంతో ప్రత్యేకంగా అలంకరించారు. అటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విశాఖపట్నం: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపారు. శ్రీకనకమహాలక్ష్మి, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

### సంబంధం లేకుంటే ఖండించాలా కదా..
### మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్ట్20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెప్పించాలా మీ ఎంట్టంల్గ÷న్మెంట్ కోసం పార్టీ బలి కావాలా అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా మైక్ దొరికితే ఊగిపోతారా సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృధా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరద న్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని. ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

## సీఎం అమెరికా పర్యటన రద్దు

- లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్



**హైదరాబాద్,ఆగస్ట్20:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.


## పవన్, లోకేశ్‌ల వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు

అమరావతి, ఆగస్టు 21: వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మీ స్వరూపంగా పూజిస్తామని అన్నారు. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని పవన్ ఆకాంక్షించారు.

'శ్రావణ మాసంలో నిర్వహించే పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలకు, కుటుంబ సౌభాగ్యానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మీ స్వరూపంగా పూజిస్తూ, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించే ఈ పవిత్ర పర్వదినం మన ఆధ్యాత్మిక వారసత్వంలోని గొప్ప విశిష్ఠతను ప్రతిబింబిస్తుంది. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజలందరికీ నా హృదయపూర్వక వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.మహిళలకు సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగ వరలక్ష్మీ వ్రతం అని మంత్రి లోకేశ్ అన్నారు. ఆ వరలక్ష్మీ దేవి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏపీ ప్రజలకు మంత్రి లోకేశ్... ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## చక్కెర ధరల పెంపుపై బీహార్ మంత్రి వింత వ్యాఖ్యలు

హైదరాబాద్: డయాబెటిస్ కేసులు పెరుగుతుండటంతో చక్కెర ధరల పెంపు ప్రజలపై పెద్దగా ప్రభావం చూపదని బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఇప్పటికే చక్కెరను తక్కువగా తీసుకుంటున్నారు. అందరూ మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ రోజుల్లో స్వీట్లు ఎవరు తింటున్నారు చక్కెర ధర పెరుగడం వల్ల పెద్దగా తేడా ఏమీ ఉండదని నా భావన. దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని మీడియాతో అన్నారు.కాగా, మంత్రి శ్రవణ్ కుమార్ వ్యాఖ్యలను స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఆయన నుంచి ప్రజలు ఏమి ఆశించగలరని వ్యాఖ్యానించారు. 'ఆవు పేడపై ఎంత నెయ్యి పోసినా, అది ఆవు పేడ రుచినే కలిగి ఉంటుంది. అలాంటి మంత్రి నుంచి మీరు ఏమి ఆశించగలరు గ్యాస్, టమాటో ధరలు పెరిగినప్పుడు స్మృతి ఇరానీతో సహా అనేక మంది ప్రముఖ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. కానీ నేడు చక్కెర ధరలు పెరిగినప్పుడు మాత్రం వారు మధుమేహం (డయాబెటిస్) గురించి మాట్లాడుతున్నారు. అసలైన అతిపెద్ద మధుమేహం ఈ ప్రభుత్వమే' అని ఆయన అన్నారు.



# తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్



## నిప్పులు చెరిగిన ఇంగ్లండ్ జట్టు బౌలర్లు

## పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు. క్రీజులో పాతుకుపోయి ఆడిన రూట్ 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 రన్స్ చేసి పెవిలియన్ కు చేరాడు.

ఈ ఇన్నింగ్స్‌తో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఇండియన్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 68 ఫిఫ్టీల రికార్డును రూట్ సమంగా చేసి, చరిత్రకెక్కాడు. వెస్టిండీస్ గ్రేట్ శివనారాయణ్ చంద్రపాల్ 66 ఫిఫ్టీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్, ఇండియా దిగ్గజం రాహుల్ ద్రవిడ్ 63 ఫిఫ్టీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా 42వ సారి యాభై ప్లస్ స్కోరు సాధించిన రూట్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 61 స్కోర్లతో టాప్ స్థానం దక్కించుకున్నాడు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..



టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచ కప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించా లని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.



# సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో సాత్విక్- చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్‌లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్- చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్‌తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్ హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్‌ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్‌కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్‌లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్‌లో ఓడిపోయింది.

# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ



భారత్‌కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్‌లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్ తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్‌ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్‌లో భారత జోడీ సూపర్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్‌కు దిగింది. మ్యాచ్‌లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్‌ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్‌ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహాబిలిటేషన్‌కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్‌లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్స్‌షిప్స్‌లోనూ పతకం ఖాయం చేసుకుంది.

# సచిన్ రికార్డును సమం చేసిన రూట్

హైదరాబాద్ : పాకిస్తాన్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో జో రూట్ అరుదైన ఘనత సాధించాడు. పాక్ తో జరుగుతున్న తొలి టెస్ట్ సందర్భంగా 68వ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఇంగ్లాండు టెస్ట్ కెప్టెన్ రూట్... సచిన్ టెండూల్కర్ రికార్డ్ ను సమం చేశాడు. సచిన్ టెండూల్కర్ ఇప్పటి వరకు 68 అర్థ సెంచరీలు టెస్టులలో సాధించారు.ఆ తర్వాత చందర్ పాల్ 66, బోర్డర్ 63, రాహుల్ ద్రావిడ్ 63 అర్ధ సెంచరీలు నమోదు చేశారు.



# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ



టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి

### వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత
### షావుకారు సినిమాతో పేరు స్థిరం




తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.


# ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని
అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి




చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల



లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.



# 'స్పిరిట్'లో ప్రకాశ్ రాజ్ లేరు..
# క్లారిటీ ఇచ్చిన నిర్మాత

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం నుంచి ఒక కీలక అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నటించడం లేదని అధికారికంగా స్పష్టత వచ్చింది. చిత్ర నిర్మాత ప్రణయ్ వంగా స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ చిత్రంలోని జైలర్ పాత్ర కోసం తొలుత ప్రకాశ్ రాజ్‌ను సంప్రదించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది విడుదలైన టీజర్‌లో ప్రకాశ్ రాజ్ వాయిస్ ఓవర్ వినిపించడంతో ఆయన ఈ ప్రాజెక్టులో భాగమయ్యారని అందరూ భావించారు. అయితే, ఆ తర్వాత ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిర్మాత చేసిన ప్రకటనతో ఆ వార్తలకు బలం చేకూరినట్లయింది.

మరోవైపు 'స్పిరిట్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు కూడా ప్రణయ్ వంగా తెరదించారు. ఈ సినిమాలో చిరంజీవి ఎలాంటి క్యామియో చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే
## వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది.

